**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేదీ : 13 జనవరి, 2019.

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : మహావిశాఖ నగరపాలక సంస్థ పరిధిలోని 52వ వార్డు బాలచెరువు, మీసేవ గ్రౌండ్‌లో ప్రతిపాదించిన "డ్రై రిసోర్సు సెంటర్" ఏర్పాటు చర్యలు ఉపసంహరించాలని కోరుతూ ...**

**ఆర్యా!**

మహావిశాఖ నగర పాలక సంస్థ పరిధిలో 52వ వార్డు పెదగంట్యాడ ఏరియాలో, బాలచెరువు మీసేవ కేంద్రం గ్రౌండ్‌లో డ్రైరిసోర్స్ సెంటర్ (డంపింగ్ యార్డ్) ఏర్పాటు చేయాలని జివిఎంసి నిర్ణయించింది. ప్రజల అవాసాలమధ్య ఈ సెంటర్‌ను ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల 20వేల ప్రజల ఆరోగ్యాలు పై తీవ్ర దుష్ప్రభావం కలుగుతుంది. దీనికి వ్యతిరేకంగా సీకువానిపాలెం, పెదకోరాడ, చినకోరడ, బాలచెరువు ప్రాంతం, పెదగంట్యాడ ప్రజలు పెద్ద సంఖ్యలో గత రెండువారాలనుండి తీవ్రపోరాటం చేస్తున్నారు. రాత్రింబవళ్ళు అక్కడే ఉండి నిరసన తెలుపుతున్నారు.

డ్రై రిసోర్స్ సెంటర్ పేర చెత్త, చెదారం, ప్లాస్టిక్, అట్టపెట్టెలు, కాగితాలు యిలా రకరకాల వ్యర్థపదార్థాలు ప్రజల ఆవాసాల మధ్యకు తరలించడం చట్టవ్యతిరేకం. దీనివల్ల ఈ ప్రాంతం మొత్తం విషకాలుష్యమౌతుంది. ఇప్పటికే గంగవరం పోర్టు పొల్యూషన్, రామచంద్రనగర్ డంపింగ్ యార్డ్ వల్ల ఈ ప్రాంతం కలుషితమయ్యింది. కొత్తగా ఏర్పాటు చేయబోతున్న ఈ డ్రైరిసోర్సు సెంటర్‌వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యంపాలౌతారు. స్థానిక ఎం.ఎల్.ఏ తనస్వప్రయోజనాల కోసం ప్రజలకు హాని తలపెట్టటం సరైంది కాదని తెలియ జేస్తున్నాను.

కనుక తమరు జోక్యం చేసుకొని వెంటనే డ్రై రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటుచేయకుండా తగిన ఆదేశాలు యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే అభూమి అక్కడ ఉన్న నిర్వాశితులది. ప్రజలఉమ్మడి సామాజిక, సాంస్కృతిక, ప్రయోజనాల కోసం ఆస్థలాన్ని స్టీల్‌ప్లాంట్ నిర్వాశితులకు కేటాయించారు. కనుక సీకువానిపాలెం, పెదకోరాడ, చినకోరడ, బాలచెరువు ప్రాంతలలోని ప్రజలకు కళ్యాణమండపం, కళావేదిక, గ్రంథాలయం,బాలలవిజ్ఞాన కేంద్రం, జిమ్ తదితరమైనవి ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి